వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 11 మార్చి 2025

తూనికలు, కొలతలలో జాగ్రత్త వహించాలి

బద్వేలు అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త :

వ్యాపారులు వాడుతున్న ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ వాటికి స్టాంపింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని కడప లీగల్ మెట్రాలజి ఇన్‌స్పెక్టర్ ఎం.వి.రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం బద్వేలు పట్టణంలోని పలు చికెన్ దుకాణాలు మరియు కిరాణ షాపులవార వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలను ఆయన పరిశీలించి ,వినియోగదారులు ఎలాంటి మోసాలకు గురికాకుండా వాటికి స్టాంపింగ్ వేయడం జరిగింది. ఈ స్టాంపింగ్ చేయడం వలన మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఇలా స్టాంపింగ్ చేయించుకోని షాపుల వారికి జరిమానావిధిస్తామని కడప లీగల్ మెట్రాలజి ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. ఈయన వెంట ఇన్‌స్పెక్టర్ రమేష్‌రెడ్డితోపాటు ప్రవీణ్‌కుమార్, టెక్నిషియన్ శివ, కొండలరావు, సాయి పాల్గొన్నారు.

శేష వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామివారు

బద్వేలు రూరల్ ,మార్చి 10 ,ప్రభాతవార్త

బద్వేలు మండలంలోని లక్ష్మీ పాలెం లో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శేష వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి గ్రామోత్సవము నిర్వహించారు ఈ కార్యక్రమాలు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చాటకొండు సత్య సంజీవ్ కుమార్ మరియు కమిటీ సభ్యులు భూపాలం రాఘవేంద్ర, కర్ణమడకల బీనా, నల్లి వీరమ్మ ,సంపత్, వెంకటసుబ్బయ్య, లక్ష్మమ్మ, నాగయ్య గారి సిద్ధమ్మ ,దేవదాయ శాఖ కార్యదర్శి రామలింగారెడ్డి ల ఆధ్వర్యంలో జరిగాయి.

అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణం కోసం అదనపు ఆర్థిక సహాయం

ఎస్సీలు, బీసీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ.75 వేలు
నూతనంగా ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
ఏప్రిల్ 20 లోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి
లబ్ధిదారులందరూ సదవకాశాన్ని వినియోగించుకోవాలి
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి మార్చి 10 ప్రభాతవార్త

2019 24 మధ్యకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి.. ఈ మేరకు నూతనంగా ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు నేడు జిల్లాకు అందాయన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి ఖిఅందరికీ ఇల్లుఖి ఏర్పరచాలనే దృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా పీఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై, ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. జిల్లాలో దాదాపు 25 వేల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ ల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. గృహ నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ 50వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 20 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకునే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారని చెప్పారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ శివయ్య ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, సంబంధిత గృహ నిర్మాణ సిబ్బంది ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్లను సంప్రదించాలన్నారు. లబ్ధిదారులకు ఏవైనా సందేహాలు ఉంటే గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ మొబైల్ 7093931084 నెంబర్కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చన్నారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక లబ్ధి సదవకాశాన్ని వినియోగించుకొని సొంత ఇంటి కలసాకారం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

విద్యార్థులు రోల్ మోడల్ గా ఎదగాలి

రాయచోటి మార్చి 10 ప్రభాతవార్త

విద్యార్థులు చిన్ననాటి నుండే రోల్ మోడల్ గా ఎదగాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాల నందు సోమవారం ఉదయం పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన 250 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు పెట్రోల్ లీడర్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ సేవాభావం పెంపొందుతుందని అన్నారు. ఐదు రోజులపాటు సాగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం అర్చన కళాశాల కరస్పాండెంట్ మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ స్కౌటింగ్ ద్వారా విద్యార్థులకు శారీరక, మానసిక వికాసం అలబడుతుందన్నారు. ప్రతి విద్యార్థి స్కౌటింగ్‌లో పాల్గొని సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ సి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు నాగరాజ, గైడ్ కెప్టెన్లు గోవిందమ్మ, స్వర్ణలత, వాణిశ్రీ , రాధ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దలకు ఒకన్యాయం...పేదోళ్లకు ఒక న్యాయం..!

ఇది బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి లెక్క

పోరుమామిళ్ల రూరల్, మార్చి 10ప్రభాతవార్త:

తాత ముత్తాతల హయాం నుండి పైరు పంటలతో సాగుచేసుకొనుచున్న భూముల్లో ఎలాంటి నోటీసులుగాని, నష్టపరిహారంగాని, ప్రత్యన్మాయ భూములుగాని ఇవ్వకుండా దౌర్జన్యంగా భూముల్లో అడ్డంగా స్ట్రేంచింగ్ త్రవ్వితే పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటామని రైతులు కుమారి సుబ్బారావు, ఆంబోరు వెంకటసుబ్బయ్య, సుబ్బారావులతో పాటు సుమారు 20 మంది రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ పెద్దోళ్లకు ఒక న్యాయం పేదోళ్లకు మరొక న్యాయం చేస్తూ అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పలుకుబడి, దన, కండ, బలం కలిగి ఆక్రమించుకున్నవారివి వదిలి 1975 సంవత్సరంలో బద్వేలు తాలూకా తహశీల్దార్ కాలంలోనే అన్ని రకాల పట్టాలు కలిగిన మా భూముల్లో చెరువు ఆక్రమణ అనే పేరుతో మాభూముల్లో బద్వేలుౌంవెన్యూ డిజన్ అధికారులు స్ట్రేంచింగ్, కొట్టి మా బ్రతుకులపై దెబ్బకొట్టాలని చూస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితిల్లో ఉపేక్షించేదిలేదని కుమారిసుబ్బారావు, ఆంబోరు వెంకటసుబ్బయ్య, సుబ్బారావు లు మండిపడ్డారు. కడప జిల్లా కాశినాయన మండలం కొండ్రాజుపల్లి చెరువు ఆక్రమణల నుండి కాపాడుటకు బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ సారథ్యంలో చుట్టూ డ్రోన్ సర్వే చేసి హద్దులు వేసి చుట్టూ గత నాలుగు రోజులుగా స్ట్రేంచింగ్ కొట్టిస్తున్నారు. అయితే కొండ్రాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు , కుటుంబ సభ్యులు స్ట్రేంచింగ్ పనులను అడ్డుకున్నారు. కాదు, కూడదుఅంటే ఇక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. మాకు చెరువు నిర్మాణం జరగక మునుపే 1975 సంవత్సరంలో కుమారి సుబ్బారావుకు సర్వేనెంబర్ 3202లో 5.00 ఎకరాలు, ఆంబోరు వెంకటసుబ్బయ్యకు సర్వే నెంబర్ 323లో 5.00 ఎకరములు, కుమారి సుబ్బారావుకు సర్వే నెంబర్ 318లో 5.00 ఎకరాలు పట్టా ఇచ్చారని, అప్పటి నుండి మేము, మాపిల్లలు సాగు చేసుకొనుచు వచ్చిన ఫల సాయంతో జీవనం సాగిస్తున్నామని చెరువు నిర్మాణంలో మాభూములు కోల్పోలేదన్నారు. అయినా మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టప రిహారం ఇవ్వలేదని, మరొక చోట భూములు కూడా ఇవ్వలేదన్నారు. కానీ బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు మా భూము ల్లో స్ట్రేంచింగ్ కొట్టేందుకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హడావిడి చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మాభూముల్లో అరటి పంట పండ్లు కోత దశలో ఉన్నాయని ఒక్క ఎకరాల్లో 4 లక్షలు విలువ చేసే అరటి పండ్లు ఉంటే వాటినితొక్కించి స్ట్రేంచింగ్ తీస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాభూముల్లోపంట అంతా కోశాక సర్వే చేద్దాం, మాకు ఇచ్చిన పట్టా భూములు చూపించి, నష్టపరిహారం చెల్లించి ఆతర్వాత మాట్లాడాలన్నారు. లేకుంటే భార్య పిల్లలతో ఇక్కడే ఆత్మహత్య చేసు కుంటామని పురుగుల మందు డబ్బాలో ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులు న్యాయం చేస్తారా? చామంటారా ?మీరే తేల్చాలని డిమాండ్ చేశారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు

తాళ్లపకచెరువు నీరు విడుదల చేస్తున్న జగన్ రాజు

రాజంపేట అర్బన్, మార్చి10 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. సోమవారం రాజంపేట మండలం తాళ్లపాక చెరువు నుండి రైతులకు కావలసిన వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు ఇప్పటికే అనేక కాలవలను ఆధునికరించామని,చెరువుల ద్వారా రైతులకు కావాల్సిన సాగునీటిని అందించేందుకు భారీగా నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉంటుందన్నారు.రైతును రాజుగా చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజుని స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ నాయుడు, తాళ్లపాక సీనియర్ నాయకులు జవ్వాజి అదృష్ట దేవుడు,జవ్వాజి మోహన్,లక్ష్మీ నరసయ్య,రామ గోవిందరాజు, వెంకట రాజు, నారాయణ, మాజీ మండలాధ్యక్షులు బాపనయ్య నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,తేజాల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో విహెచ్‌పి భారీ ర్యాలీ

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాయచోటిలో హిందువులపై తప్పుడు కేసులు పెట్టిన ఎస్సై మరియు సిఐ పైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం రాజంపేటలో నిరసన ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం స్థానిక సబ్ కలెక్టర్ ఆఫీసులోని ఏవో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విహెచ్ పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, వి హెచ్ పి నాయకులు పెంచల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడులు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్ర స్వామి ఫార్వేట ఉత్సవంలో ఈ నెల 4వ తేదీన జరిగిన సంఘటనకు నిరసనగా విహెచ్ పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజంపేటలో నిరసన ర్యాలీని కూడా పోలీసుల అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య, హిందూదేశంలో హిందువులకు స్వేచ్ఛ లేకుండా తమ పండగలు కూడా జరుపుకునే పరిస్థితి లేకుండా ఉండే విధంగా కల్పిస్తున్న పోలీసు వ్యవస్థ రాయచోటి సంఘటన పైన సమగ్ర విచారణ జరిపిన వారి పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనాదిగా కొన్నివేల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఉత్సవం పైన అక్కడ ఉన్న ఒక వర్గం వారు అడ్డుకోవడం, దానికి పోలీసులు వంత పాడడం హిందువులు పైనే లాటీ చార్జ్ చేసి హిందువులని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే బేషరతుగా అరెస్టు అయిన వారందరినీ విడుదల చేసి దీనికి బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఎస్సై నర్సింహారెడ్డి, సిఐ పైన చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి నాయకులు వంకాయల బాబు, దా స్రాజు శ్రావణ్ కుమార్, పెంచల్రాజు, బిజెపి నాయకులు పి నాగేశ్వరరావు, పి కృష్ణ, పట్టు పోగుల ఆదినారాయణ, వివి రమణ, పోతురాజు మస్తానయ్య, హిమగిరిరాజు, తోట నగేష్, తోట శ్రీనివాసులు, రామయ్య, గుణ వర్మ, తరుణ్ కుమార్ వివిధ హిందూ సంఘాల నాయకులు రాజంపేట హిందూ బంధువులు పాల్గొన్నారు.

మనుస్మృతి చట్టాలను మంటల్లో కాల్చిన
క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే

పీలేరు మార్చి 10 ప్రభాతవార్త :

మాత సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు బాస్ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి ఆధునిక భారత మహిళ తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే వీరు కొనియాడారు బాల్యవివాహాలు, సతీసహగమనం, అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు విరోచిత పోరాటం చేశారని, వితంతువులకు పునర్వివాహాలు జరిపించాలని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ఏర్పాటుచేసి ఆ పాఠశాలకు భారతదేశంలోనే మొట్టమొదటి తొలి ఉపాధ్యాయురాలుగా పని చేశారని అదేవిధంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు శూద్రుల కోసం, మహిళల కోసం అనేక పాఠశాలలు స్థాపించి బహుజన వర్గాల వెలుగుల నింపి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించారని. రైతులు,కార్మికులు మహిళా హక్కుల కోసం అన్ని రంగాల్లో సమానత్వం కోసం సమరయుద్ధం చేసిన క్రాంతి జ్యోతి మాతా సావిత్రిబాయి పూలే అని, తుది శ్వాస వరకు సమాజసేవలో తరించిన ఆమె ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందించడంతో ఆమెకు ఆ వ్యాధి సోకి తుదిశ్వాస విడిచారని, సావిత్రిబాయి పూలే జీవితం, పోరాటాలు త్యాగాలను నేటి సమాజం అధ్యయనం చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని వీరు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, పల్లిపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, హరీష్, కిషోర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బాలుడి మర్డర్‌పై సిఐడి యస్‌పి చక్రవర్తి విచారణ

2021లో బాలుడు తనీష్‌రెడ్డిని చంపిన కేసు పోలీసులకు సవాల్,

సంచలనం, ఇప్పుడు తెరపైకి సిఐడి అధికారులు విచారణ

రాజుపాళెం, మార్చి10, ప్రభాతవార్త.

మండల పరిధిలోని వెంగళాయపల్లె గ్రామంలో సోమవారం విజయవాడ నుండి వచ్చిన సిఐడి విభాగం యస్‌పి చక్రవర్తి 2021లో హత్యగావించబడిన గుద్దేటి తనీష్‌రెడ్డి కేసులో భాగంగా మృతుడి తల్లి తండ్రులు సంజీవరెడ్డి,శోభారాణిల పిర్యాదుతో విచారణచేపట్టారు. 2021 ఆగష్టు7వతేదిన కనిపించకుండా పోయిన మృతుడు తనీష్‌రెడ్డి, 2021 ఆగష్టు 10వతేదిన శవమై గ్రామపరిసరాలలోని పాడుబడిన బావి ప్రక్కన ఉన్న తొట్టిలో కనిపించిన విషయం పోలీసులకు పెద్దసవాల్ కాగా,నియోజకవర్గం పరిదిలో సంచలనం రేకెత్తించిన విషయం అందరికి విధితమే.నాడు నాలుగు రోజులపాటు చిన్నపిల్లవాడి మర్డర్ ప్రజల్లో చర్చనియాంశం కాగా,డివిజనల్ స్థాయి,జిల్లా స్థాయి పోలీసు అధికారులు పెద్దఎత్తున పలు కోణాలలో విచారణ చేపట్టి కేసును చేదించిన విషయం సంచలనమే.ఈకేసులో పెద్దదస్తగిరి అనే ముద్దాయిని నాడు అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ విషయంలో బాలుడి తల్లితండ్రులు న్యాయం జరగలేదని సంతృప్తి చెందక సిఐడి విచారణ కోరుతూ పిర్యాదు చేయటంతో దీనికి తోడు రాజకీయరంగు పులుముకొని ముమ్మరంగా రాష్ట్రస్థాయి సిఐడి అధికారి చేతవిచారణ సాగుతున్నట్లు సమాచారం, దీంట్లో బాగంగా వెంగళాయపల్లె గ్రామంలో సోమవారం పిర్యాదు చేసిన బాలుడి కుటుంబసభ్యులను,చట్టుపక్కలవారిని విచారించటంతో పాటు సంఘటనా స్థలంను,పరిసరాలను సిఐడి యస్‌పి చక్రవర్తి ఇతర సిఐడి,స్థానికపోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాజుపాళెంపోలీసు స్టేషన్‌లో స్థానికపోలీసు అధికారులతో కేసు విషయంమై మాట్లాడి కేసు రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుండివచ్చిన సిఐడి డియస్‌పి రసూల్‌సాహెబ్,సిఐ రంగస్వామి, యస్ఐ సబ్బరాజులతో పాటు ప్రొద్దుటూరు డియస్‌పి భావన, సిఐ బాలమద్దిలేటి, యస్ఐ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో విచారిస్తున్న సిఐడి యస్‌పి చక్రవర్తి

అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోండి : బీజేపీ

గాలివీడు, మార్చి 10(ప్రభాతవార్త):

మండలంలో అక్రమంగా వేస్తున్న అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి యర్రనాగ్ భాస్కర్‌రెడ్డి, గాలివీడు మండల అధ్యక్షుడు గొట్లమిట్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 928, 1483 బుట్టిగారిపల్లె సమీపంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మలచి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. అంతేగాక ఆ భూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను కలుపుకుని అక్రమ వెంచర్లు వేస్తున్నారని తెలిపారు. తక్షణమే విచారణ జరిపి ప్లాట్ల విక్రయం నిలిపివేసి, అక్రమ లేఔట్లను వేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పాస్టిక్ నియంత్రణకు సహరించండి

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 10 , ప్రభాతవార్త

పురపాలక సంఘంలో పలు ఏరియాలలో మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా సోమవారం ఆకస్మిక తనఖీ చేశారు.పాలు టీ షాప్ ల యందు ప్లాస్టిక్ కవర్ ల నందు పార్సిల్ చేయడం ద్వారా ప్లాస్టిక్ కరిగి క్యాన్సర్ కారకాలు అందులో కలవడం జరుగుతాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయం తెలియజేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. అలాగే శానిటేషన్ సెక్రెటరీ లు తనఖీ చేస్తూ ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు క్యారీ బ్యాగులు తెచ్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

కుట్టు శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు, మార్చి 10 ప్రభాతవార్త:

కుట్టు శిక్షణపై ఆసక్తి ఉన్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీలేరు ఎంపీడీవో శివశంకర్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మహిళల్లో ఆర్థిక స్వాలంబన సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలో బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు కమ్యూనిటీలకు చెందిన 18 నుండి 50 సంవత్సరాల వయస్సు మహిళలకు 45, 60, 90 రోజులు వంతున మూడు రకాలుగా శిక్షణ ఇచ్చి, ఆపై వారు పొందిన శిక్షణలో ఒకరోజు పరీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. శిక్షణ అనంతరం అర్హులైన వారికి కుట్టుమిషన్లను కూడా పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. ఆసక్తి ఉన్న మహిళలు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబరుతో ఓబిఎంఎంఎస్ పద్ధతిలో అన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మిగిలిన సమాచారం కోసం మీ గ్రామ పరిధిలోని సచివాలయ సహాయ సంక్షేమ అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు. అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

పోలీస్ స్టేషన్ చేరిన ప్రశ్న పత్రాలు

సుండుపల్లి, మార్చి10, ప్రభాతవార్త:

ఈనెల 17వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షల కు సంబంధించి ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ లో భద్రపరిచినట్లు రూట్ అధికారి మండల విద్యా శాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం సెట్ వన్ పదవ తరగతి ప్రశ్న పత్రాల ను స్థానిక పోలీస్ స్టేషన్లో అధికారుల పోలీసుల సమక్షంలో భద్రపరిచినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ రూట్ అ ధికారి వీరబల్లి ఎంఈఓ కృష్ణయ్య చీఫ్ సూపర్డెంట్లు జయన్న, ఓబులేసు పాల్గొన్నారు.

మాధవరంలో స్పెషల్ శానిటేషన్ డ్రై ప్రోగ్రాం

సిద్ధవటం, మార్చి 10, ప్రభాతవార్త:

స్పెషల్ శానిటేషన్ డ్రై ప్రోగ్రాం సందర్భంగా గ్రామాలలో ప్రజలకు శానిటేషన్‌పై అవగాహన కార్యక్రమం కల్పించి చుట్టుపక్కల పరిశుభ్రంగా పెట్టుకోవాలని తెలిపారు. మండలంలోని మాధవరం-1 గ్రామం, మహబూబ్ నగర్, అలీనగర్ ప్రజలకు సోమవారం స్పెషల్ శానిటేషన్ డ్రై ప్రోగ్రాంలో భాగంగా భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి గృహానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి మెహతాజ్ యాస్మిన్ మాట్లాడుతూ పొడి చెత్త, ఎండు చెత్త వేరు వేరుగా చేసి ప్రతి రోజు గ్రామంలోకి చెత్త సేకరణలో భాగంగా వచ్చే హరిత రాయబారులకు అందించి గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని ప్లాస్టిక్ వంటి పదార్థాలు మురికి కాలువలో వేయకూడదని మాధవరం గ్రామంలో 15 వేల జనాభా ఉన్నారని ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకూడదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

దువ్వూరు, మార్చి 10, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న వివిధ వినతిపత్రాలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తహసీల్దార్ అక్బర్ బాషా అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ పరిష్కార వేదికలో పలు గ్రామాల నుండి ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. నిర్ణీత గడువులోగా సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అనంతరం వివిధ రెవెన్యూ సమస్యలపై వీఆర్వో లచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఇప్పటికే కొన్ని సమస్యలను అలాగే ఉంచారని క్షేత్రస్థాయిలో వెళ్లి చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, ఏఈలు శివకుమార్ పాల్గొన్నారు.

దారి విషయమై అన్నదమ్ముల గొడవ

పెండ్లిమర్రి, మార్చి 10, ప్రభాతవార్త:

మండలం నందిమండలం పొలంలో అన్నదమ్ముల మధ్య పొలం విషయంలో దారి కోసం గొడవ జరిగింది. మనోహర్‌రెడ్డికి చెందిన అరటి చెట్లు, నిమ్మ చెట్లు, వేపచెట్లు పీకిన అన్న అయిన గంగిరెడ్డి తమ్ముడైన జనార్ధన్‌రెడ్డిలు పీకేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి తెలుసుకున్న పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డి గంగిరెడ్డి, జనార్ధన్‌రెడ్డిలపై అలాగే జేసీబీలు ఎవరివైతే తెచ్చారో వారిపై కూడా కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

గర్భిణీలకు వైద్య పరీక్షలు

బ్రహ్మంగారిమఠం మార్చి 10:ప్రభాతవార్త.

మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎం ఎస్ యం ఏ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య సేవలను పరీక్షలు చేపట్టి గర్భవతులకు ఆహార భాగంగా పండ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో గర్భవతులకు పోషకాహారంలో భాగంగా డిప్యూటీ, డి ఎం హెచ్ ఓ మల్లేష్ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచితంగా వైద్య సేవలను పరీక్షలు చేసి వారికి తగిన మందులను ఆహార భద్రత లో భాగంగా మంచి పదార్థాలు తినాలని ఆకుకూరలు వంటివి గర్భవతులు తమ పోషకాహారం ద్వారా బిడ్డలకు జన్మని ఇవ్వాలని ప్రతినెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు తప్పనిసరి చేయించుకొని బిడ్డకు ఎలాంటి వ్యాధి చొకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పులు అదే విధంగా చూడాలని సిబ్బంది కూడా సూచించారు ప్రతి నెల ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు గర్భవతులను బాలింతలను వైద్య పరీక్షలను చేయించుకున్న విధంగా చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి సంపత్ కుమార్, సి హెచ్ ఓ, సాంబశివరెడ్డి, సూపర్వైజర్, పుష్పరాజ్ ,రమణమ్మ హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎంలు ,ఆశ కార్యకర్తలు హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

రైల్వే కోడూరు మార్చి 10 ప్రభాత వార్త..

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మార్చి 14న విజయవంతం చేయాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరు జనసేన కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి రైల్వే కోడూరు నుండి భారీ ఎత్తున అభిమానులు కార్యకర్తలు నాయకులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిఎన్ బ్రదర్స్, వెంకటసుబ్బయ్య, కొండేటి వెంకటరమణ,సుధాకర్, మద్దప్రోలు సభాపతి, ముత్యాలకిషోర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్ మెంట్ అందించడంలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు

బద్వేలు అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడంలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుద పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 5 త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం రాక్షసత్వమన్నారు. పేదలు చదువుకోరాదన్న ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడంటూ వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రాంరెడ్డి, మండల కన్వీనర్లు ప్రభాకర్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, రాష్ట్ర జిల్లా అనుబంధ బాగా నాయకులు యద్దారెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ తమ్మి శెట్టి వెంకటసుబ్బయ్య, పంగా చెన్న కృష్ణారెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, నాగేశ్వరరావు, హరికృష్ణ రెడ్డి,చాపాటి సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, శ్రీరాములు, మోలాలి, హుస్సేన్, నారాయణ, నాగ సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, కేశవరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమాల కూల్చివేత ఆపకపోతే పోరాటానికి సిద్ధం

బద్వేలు, మార్చి 10 (ప్రభాతవార్త):

ఆశ్రమాల కూల్చివేతల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాశినాయన భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించడం సరైనది కాదని వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కాశినాయన క్షేత్రంలో జరిగిన కూల్చివేతలకు నిరసనగా వైసీపీ నాయకుడు సోమవారం క్షేత్రాన్ని పరిశీలించి భక్తులకు ధైర్యాన్ని నింపారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రవీంద్రనాద్‌రెడ్డి కాశినాయన క్షేత్రాన్ని సందర్శించి కూల్చివేతలను పరిశీలించారు. సనాతన ధర్మం అంటూ ఆశ్రమాల కూల్చివేతపై ఆశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ భక్తుల మనోభావాల గురించి ఆలోచించడం లేదన్నారు. క్షేత్రాలను కూల్చివేయడం వలన భక్తులు ఆగ్రహానికి లోనయ్యే పరిస్థితి ఏర్పడుతందని, ఇలాంటి వాటి జోలికి వెళితే ఇబ్బందులు తప్పవన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకుని కాశినాయన క్షేత్ర అభివృద్ధికి పాటుపడకపోతే, ఆశ్రమాల కూల్చివేత ఆపకపోతే భక్తుల ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామని రవీంద్రారెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది నిరాశ్రయులకు కాశినాయన క్షేత్రం ఒక పవిత్రమైన పుణ్యక్షేత్రమని ఎక్కడినుంచో వచ్చే నిరాశ్రయులకు నీడనిచ్చే క్షేత్రాన్ని మీరు పడగొట్టడం సరైనది కాదని ఈ విషయాన్ని వెంటనే పరిశీలించకపోతే భక్తుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షునికి సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త :

సోమవారం స్థానికఎన్జీవో హోమ్ లో ఎన్జీవోస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు ఆమని గంటి శ్రీరాములు 104 జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు మాజీ అధ్యక్షులు ఎంవీ సుబ్బారెడ్డిని ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు రఘురామిరెడ్డి ,రామ సుబ్బయ్య వారి కార్యవర్గం ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్జీవో సంఘం చేసిన కృషి వలనే ఈ రోజు ప్రతి ఒక్కరూ సంతోషముగా ఉన్నామని అలాగే అందరు యూనిట్ గా ఉండి సమస్యల సాధన లో ముందు ఉండాలని కోరారు.ఆమని గంటి శ్రీరాములు జయంతి సందర్భంగా నన్ను ఇక్కడ సన్మానము చేయడం చాలా సంతోషముగా ఉందని తెలిపారు.

ఉపాధి పనుల సోషల్ ఆడిట్‌పై గ్రామసభ

కలికిరి, మార్చి 10, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పథకం పనుల సామాజిక తనిఖీపై స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గత 2023 మార్చి , 2024 మార్చి వరకు గ్రామాల్లో జాతీయ మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించి 18వ విడత సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ జరుగుతున్నది. ఈ సందర్భంగా పంచాయతీలో 112 పనులు జరిగాయి. ఆ పనులను గత 2 రోజులుగా ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ డీఆర్పీ లోకేశ్వర్‌రెడ్డి గ్రామాల్లో పర్యటించి జరిగిన పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ పనులకు సంబంధించి సోమవారం గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుగుణ, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌కుమార్, గ్రామ పెద్దలు, టీడీపీ సీనియర్ నాయకులు ఎం.ఆనందరెడ్డి, చిన్న రెడ్డయ్య, శ్రీనివాసులు, నాయకులు వెంకటపతి పాల్గొన్నారు.

రూ.7500 పెన్షన్ ఇవ్వాలి

కడప కార్పొరేషన్ మార్చి 10 ప్రభాతవార్త:

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బ్రతుకులు కడు దయనీయంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈ.పి.ఎస్) ద్వారా నెలవారి పెన్షన్ రూపంలో 1000, 1400, 2000 ల రూపాయలు మాత్రమే అందుతున్నాయని, ఇబ్బంది పడుతున్నామని ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రీజినల్ కార్యదర్శి వై.రవీంద్రనాథ్ వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. మా బ్రతుకులకు ఉపశమనం కలిగేలా కనీస పెన్షన్ గా రూ. 7500 వర్తింప చేయాలని కోరారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం కడప రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 30 ఏళ్లగా ఆర్టీసీలో సేవలందించి రిటైర్డ్ కాబడిన తమకు నెలవారీగా వచ్చే అరకొర పెన్షన్ బిపి షుగర్ వ్యాధుల బారిన పడిన తమకు మందులు కొనలేని స్థితిలో ఉన్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సోమశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, వంద మంది విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చంద్ర బాబు పదేపదే చెప్పడం విడ్డూరం

వేంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :

ఎక్కువ మంది పిల్లల్ని కనమని ముఖ్య మంత్రి చంద్ర బాబు పదేపదే చెప్పడం విడ్డూరం, హాస్యాస్పదం అని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లి లో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే ప్రపంచంలో అధిక జనాభా వున్న దేశాలలో భారత దేశం మొదటి స్థానం లో వుందన్నారు. మన దేశ జనాభా 144 కోట్లతో మొదటి స్థానం. చైనా జనాభా 142 కోట్లతో రెండవ స్థానం, అమెరికా జనాభా 34 కోట్లతో మూడవ స్థానం లో ఉందన్నారు. ప్రపంచం లో ఎక్కువ మంది నిరుద్యోగులు,నిరుపేదలు,నిరక్ష రాశ్యులు వున్నది భారత్ లోనే అని, ఆకలి చావులు ఎక్కువగా వుండేది కూడా మన దేశం లోనే అన్నారు. ఇక్కడి యువతకే ఉద్యోగాలు, ఉపాధి దొరకక మద్యం, డ్రగ్స్, గంజాయికి బానిసలై యువత తల్లి దండ్రులకు భారమై అసాంఘిక శక్తులు గా తయారవుతున్నారని తెలిపారు..జపాన్, దక్షిణ కొరియా దేశాలను చూసి భారత్ లో కూడా జనాభా పెరగాలనుకోవడం సమంజసం కాదని, అభివృద్ధి చెందిన దేశాలైన జపాన్ జనాభా 12కోట్లు కాగా, దక్షిణ కొరియా జనాభా 5 కోట్లు, మన దేశ జనాభా 144 కోట్లు అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా యువత కు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని, అంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఉన్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించ లేరు కానీ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చంద్రబాబు చెప్పడం తగదు అన్నారు.

అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దు

వేంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :

వేంపల్లి గ్రామ పంచాయతీ లో అవినీతి అధికారులను అందలం ఎక్కించవద్దని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు కడపలో జిల్లా పంచాయతి అధికారి రాజ్యలక్ష్మి ని కలసి వినతి పత్రం ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ 20192022మధ్య కాలంలో జరిగిన పంచాయితీ కార్యాలయంలో ఇష్టానుసారం ప్రజల వద్ద సూలు చేసి ప్రభుత్వానికి జమ చేయకుండా తమ సొంతానికి రూ.76లక్షల రూపాయల పైచిలుకు మొత్తాన్ని వాడుకున్నట్లు తెలిపారు. అయితే వారి పై జిల్లా అధికారుల వద్ద విచారణ చేసి నివేదిక సమర్పించినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. అదే విధంగా ఇక్కడ అవినీతి కి పాల్పడినాడనే నేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ను డిప్యూటేషన్ మీద పోరుమామిళ్ల కు బదిలీ చేస్తే అక్కడ కూడా అవినీతి కి పాల్పడి తిరిగి వేంపల్లి కి వచ్చి ఇరవై నెలలుగా ఏపని చేయకుండా జీతం తీసుకుంటున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. అవినీతి ఆరోపణలు లేని సమర్ధవంతమైన అధికారులను గ్రామ పంచాయతీ లో నియమించి అభివృద్ధికి సహకరించాలని కోరగా అన్నిరకాలగా పంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పని చేసే వాళ్లనే నియమిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

వేంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షులు బి. రామాంజనేయులు అన్నారు. వేంపల్లి లోని నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం మార్చి 28న చలో ఢిల్లీ వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సంక్షేమ బోర్డుల తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు లో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ,ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసోబు, జిల్లా కోశాధికారి మన్నెం. నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు చల్ల.బాలాజీ, నగర నాయకులు,దస్తగిరి మండల అధ్యక్షుడు, కిట్టయ,ఖాసి,భాషా, వెంకటేష్,చంటన్న తదితరులు పాల్గొన్నారు.

సోలారైజేషన్ స్థలాల గుర్తింపు

కలికిరి, మార్చి 10, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని 11కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సోలారైజేషన్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మండలంలో ఉన్న 9 విద్యుత్తు సబ్ స్టేషన్ల వద్ద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక్కో సబ్‌స్టేషన్‌కు 10 ఎకరాలు భూమిని గుర్తించినట్లు తహసీల్దార్ మహేశ్వరీభాయ్, ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్‌కు తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంఓ గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ సోలారైజేషన్ ప్లాంట్‌కు సంబంధించి గుర్తించిన స్థలాల సమాచారం తహసీల్దార్‌ను అడగగా ఆమె ఇవ్వడం జరిగింది. అదే విధంగా పంచాయతీల నుంచి రైతులు తమ భూములు ఆన్‌లైన్‌లో మార్చుకునేందుకు ముటేషన్‌కు అనుమతివ్వాలని రైతులు తహసీల్దార్‌ను కోరారు. మండలంలో భూ రీ సర్వే జరుగుతుండడంతో మండలంలో భూములను ముటేషన్ చేయించుకునేందుకు వీలు కాకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పలువురు రైతులు తమ అవసరాల నిమిత్తం తమ భూములు విక్రయించుకునేందుకు కూడా అవకాశం లేదని రైతులు తహసీల్దార్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం కలికిరి రెడ్డివారిపల్లె రెవెన్యూ గ్రామంలో రీ సర్వే జరుగుతోందని అది పూర్తి కాగానే మిగతా పంచాయతీల్లో కూడా రీ సర్వే జరుగుతుందని తరువాత భూములకు సంబంధించి ముటేషన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అదే విధంగా హౌసింగ్ రీ సర్వే కూడా వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పకడ్బందీగా నిర్వహించి అరఉల్లైన నిరుపేదలకు ఇళ్లు మంజూరయ్యేలా చూడాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సురేష్‌కుమార్‌రెడ్డి, గౌరి, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ గిరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దూదేకులకు అన్యాయం చేస్తోంది: ఫజులుల్లా

పీలేరు మార్చి 10 ప్రభాతవార్త:

రాష్ట్రంలో 5 ఎమ్మెల్సీ స్థానాల్లో నిన్న జరిగి నటువంటి అభ్యర్థుల ఎంపికలు గౌరవ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, మరియు మంత్రి నారా లోకేష్ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తారు అన్నదానికి ఇది నిదర్శనం అని రాష్ట్ర దూదేకుల యువజన ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మైనార్టీ సెల్ ప్రచార కార్యదర్శి జి ఫజులుల్లా అన్నారు. కానీ రాష్ట్రంలో దూదేకుల కులస్తులు 20 లక్షల జనాభా కలిగినటువంటి సామాజిక వర్గంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చట్టసభల్లో అడుగు పెట్టనటువంటి కులం ఏదైనా ఉందంటే అది దూదేకులవారని అందరికీ తెలిసిన విషయమే ఆనాడు పాదయాత్రలో కానివ్వండి మహానాడులో కానివ్వండి టిడిపి అన్ని విధాలుగా దూదేకుల ముస్లింలకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తారని గతంలో హామీ ఇవ్వడం జరిగింది. కానీ మాకు ఎటువంటి న్యాయం ఇప్పటికీ జరగలేదు. ఈ రోజున మూడు స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంది. అందులో మాకు ఒక్క అవకాశం ఇచ్చి ఉండుంటే కొన్ని తరాలు చెప్పుకొని ఉండేవాళ్ళం కానీ మీ నిర్ణయం మాకు బాధను కలిగించింది. ఎందుకంటే మీరు ఎంపిక చేసిన ఈ మూడు వర్గాల వారికి గతంలో చట్టసభల్లో వారికి ప్రధాన్యత ఇచ్చారు. ఎమ్మెల్సీలుగా కూడా చేశారు. గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడుకి దయచేసి మా దూదేకుల ముస్లింస్ని గుర్తించండి మాకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని గ్రహించండి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతుంది కానీ దూదేకుల ముస్లిమ్స్ కి ఏ ఒక్క పదవి దక్కలేదు పార్టీ మీద మాకు ఉన్న గౌరవంతో గత కొన్ని సంవత్సరాలుగా మిమ్మ

ఆరవ రోజు కూడా కొనసాగిన సర్వే

పీలేరు మార్చి 10 ప్రభాతవార్త :

గోడరేవుపల్లిలో రెవెన్యూ అధికారుల బృందం

మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురై, చేతులు మారాయన్న ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు చేపట్టిన సర్వే పనులు ఆరవ రోజుకు చేరాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న ప్రభుత్వ భూముల గుర్తింపు సర్వే పనులు సోమవారం మండలంలోని, గూడరేవుపల్లి పంచాయతీ పరిధిలో జరిగాయి. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పీలేరు పరిసరాల్లోని 6 మండలాల రెవెన్యూ ఉద్యోగులను ఆరు బృందాలుగా ఏర్పాటు చేసి, పీలేరు పరిసరాల్లోని పీలేరు, ఎర్రగుంటపల్లి, దొడ్డిపల్లి, వేపుల బైలు, బొడుమల్లువారి పల్లి, గూడరేవుపల్లి పంచాయతీల్లో ప్రభుత్వ భూముల సర్వేకు ఆదేశించారు. ఈ బృందాలు ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వే నంబర్లలో దాదాపు 400కు పైగా ఎకరాల్లో సర్వే పనులు పూర్తి చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం గూడరేవుపల్లి గ్రామంలో సర్వేలు పనులు జరిగాయని తహసీల్దారు తెలిపారు.

అక్రమ అరెస్టులు నిరసిస్తూ ధర్నా

మైదుకూరు, మార్చి 10, ప్రభాతవార్త:

అంగన్ వాడి సమస్యల పరిష్కారానికి మార్చి 10న ఛలో విజయవాడ శాంతియుతంగా తలపెట్టిన మహాధర్నాని భగ్నం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అంగన్‌వాడిలను అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ మైదుకూరు ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి శ్రీరాములు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి శివరాము,అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మలు ప్రభుత్వ విధానంపై ధోజమెత్తారు. అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన కోరికల సాధనలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ధర్నా చేయాలని పర్మిషన్ పెట్టి ధర్నా పెట్టడం జరిగింది. కాని ఇలాంటి నిర్బంధ చర్యల్ని ఆపాలని శాంతియుతంగా ధర్నా జరుపుకోవడానికి అవకాశం కల్పించాలని ఇలాంటి దుర్మార్గమైన చర్య వెంటనే ఆపాలని కోరారు. ధర్నా అనంతరం ఎమ్మార్వో రాజసింహ నరేంద్ర గారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు పిరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షావలి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రిజ్వానా కౌసర్,నియాజున్, అన్నపూర్ణ, చంద్రకళ, వెంకటలక్ష్మి, శారదా, చంద్రిక, కృష్ణవేణి, లక్ష్మీదేవి, రంగమ్మ, రజియా, పద్మ, ఈశ్వరమ్మ, జయశ్రీ, లక్ష్మీనారాయణమ్మ, సుమశ్రీ, ప్రవళిక, కవిత, నాగ సుబ్బమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ద్రౌపతి కళ్యాణం

లక్కిరెడ్డిపల్లె; మార్చి 10, ప్రభాతవార్త

ప్రతి ఏటా వేసవిలో కోనంపేట, దప్పేపల్లె గ్రామాలల్లో పురాణ ఇదిహాసాలైన మహాభారతం, రామాయణం మరచి పోకూడదని పలుగలు రాత్రులు మహాభారతంలోని కొన్ని ఘట్టాలను నాట్యం, హరికథా రూపంలో ప్రజలకు వివరిస్తారు. సోమవారం రెండు గ్రామాలల్లో మహాభారత యజ్ఞంలో ద్రౌపతి కళ్యాణోత్సవం చాల ఘనంగా నిర్వమించారు (కిట్టు) క్రిష్ణమోహన్‌రెడ్డి, పీరయ్య, దంపతులు ద్రౌపతి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు రెండు గ్రామాలల్లో పగలు పాండవ రాజ్యానుయాగ, రాత్రి చిత్రాంగధర విలాసం జూదం నిర్వహించారు వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని వ హాభారతాన్ని తిలకించారు. ప్రతి రోజు అపూరూమన ఘట్టాలను వివరిస్తున్నారు. వందల సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మహాభారత కార్య నిర్వాహకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐఈఆర్పీలను క్రమ బద్ధీకరించాలి

వేంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త :

గత 20 సంవత్సరాల పైబడి దివ్యాంగ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి అభ్యున్నతి కోసం పనిచేస్తున్న భవిత ఉపాధ్యాయులు లను తాజా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం క్రమబద్ధీకరించి తగిన న్యాయం చేయాలని ఐఈఆర్టీలు కోరారు. కడప జిల్లా విజిటింగ్ కు వచ్చిన స్టేట్ ట్రైనింగ్ అండ్ ప్రోగ్రాం ఆఫీసర్, స్టేట్ ఐ.ఈ అబ్జర్వర్, సమగ్ర శిక్ష,విజయవాడ కల్పన శైలాను ఐఈఆర్పీలు కలసి వినతిపత్రం ఇచ్చారు. తమకు ఉద్యోగ భద్రత ఉండే విధంగా తమను రెగ్యులర్ చేసి మాకు న్యాయం చేయాలని తమ న్యాయమైన కోరికను ఆమోదించి మాకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి మీ ద్వారా మా విన్నపాన్ని వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ లు సిద్దారెడ్డి, రవికుమార్, చంద్రశేఖర్, కరుణాకర్, వంశీక్రిష్ణ, విజయమ్మ, యశోదా, మమతా, అనురాధ, మరియు లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

మహిళపై అత్యాచారం కేసులో నిందితులు అరెస్ట్

మదనపల్లి క్రైమ్ మార్చి 10 ప్రభాతవార్త.

మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి డిమాండ్‌కు తరలించినట్టు రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. సోమవారం నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. సీఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిమ్మనపల్లె మండలం, తవళం పంచాయతీ నాయనివారిపల్లెకు చెందిన ఒంటరి మహిళ గత నెల 27వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో పాల డైరీ వద్దకు వెళ్లి పాలు పోసి తిరిగి ఇంటికి వెళుతుండగా దారి మధ్యలో అదే గ్రామానికి చెందిన పల్లపు నాగేంద్ర (23), దేవరింటి సురేంద్ర (33)లు ఆమెను అడ్డగించి నల్లం వారిపల్లె సమీపంలోని వ్యవసాయ నీటి బావి వద్దకు తీసుకెళ్లి బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ నెల 7వ తేదీ బాధితురాలు నిమ్మ నపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు రూరల్ సర్కిల్ సి ఐ కేసు నమోదు చేసి నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సోమవారం మదనపల్లి నిమ్మనపల్లి రోడ్డు లోని హిందుస్థాన్ పెట్రోలియం వద్ద ఉన్న వారిద్దరిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం నిందితులిద్దరిని మదనపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించారు. పోలీసులు ఈ కేసులోని నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయటం పట్ల డి.ఎస్.పి, సీఐలకు పలువురు అభినందనలు తెలిపారు.

12న జాబ్ మేళా

రైల్వేకోడూరు మార్చి 10 ప్రభాతవార్త

ఈనెల 12న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిరుద్యోగులకు జాబు మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు పంతగాని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కంపెనీలు 1045 ఉద్యోగాలు ఉన్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి మరియు ఆ పైన విద్యా అర్హతలు కలిగి 30 సంవత్సరాలలోపు ఉండాలని ఆయన తెలిపారు. నిరుద్యోగులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువత పోరు నిరసన గళంకు సిద్ధం కండి

వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :

ఫీజు రీయంబర్స్‌మెంటు, నిరుద్యోగుల పక్షన నిలిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వంపైన వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో చేపట్టే యువత పోరు నిరసన గళంకు సిద్ధం కావాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. సోమవారం వైకాపా కార్యాలయంలో యువత పోరు నిరసన గళంకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న బుధవారం వైకాపా ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమాన్ని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల మ్యాన్‌పేస్టులో తెలిపిన విధంగా నిరుద్యోగయువతకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ బృతి ఇవ్వాలన్నారు. పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈశ్వర్‌నాయక్, బేబివెల్‌కం చంద్రశేఖర్, శారదారెడ్డి, నాయకులు కరీముల్లా, విఎస్.రెడ్డి, చంద్రమౌళి, చిప్పిలి మల్లికార్జునరెడ్డి, నాగరాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయ్ పూలే వర్ధంతి

మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :

నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని కాలనీగేట్, న్యూ అంబేద్కర్‌సర్కిల్, భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయం నందు సోమవారం సావిత్రిబాయ్ పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాస్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ ముత్యాలమోహన్, నీరుగట్టురమణ,చాట్ల భయన్న ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆమె సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ముఖ్యంగా విద్యాభివృద్ధికి ఆమె ఎనలేని కృషిచేశారన్నారు. పీడత ప్రజల, స్త్రీ విద్య కొరకు నిరంతరం కృషిచేసిన సంఘ సంస్కర్త, తొలితరం ఉద్యమ కారుని అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తలారీ క్రిష్ణ, రెడ్డప్ప, గంగాదర్, శ్రీనివాసులు, క్రాంతి, వెంకటమరణ, రెడ్డిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

బహుమతులు ప్రధానంచేస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :

ప్రజ్ఞావికాసం పరీక్షల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ, యూటిఎఫ్ ఆధ్వర్యంలో విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సేతు ద్వారా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలనికోరారు. ఎస్ఎఫ్ఐ, యూటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞావికాస్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులందరూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి అనుకొన్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ సర్వేపల్లి, సభ్యులు జయబాబు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమనగంటి శ్రీరాములు జయంతి

కడప కార్పొరేషన్ మార్చి 10 ప్రభాతవార్త:

ఏపి ఎన్జీవో సంఘం వ్యవస్థాపకుడు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వవ్యస్థపాకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ అమనగంటి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు బి. శ్రీనివాసులు అన్నారు. ఉద్యోగుల హక్కులకోసం జీవితకాలం పోరాడి వారి అభివృద్ధికై అహర్నిశలు పోరాటం చేశారని గుర్తు చేశారు. అమనగంటి శ్రీరాములు 104 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కడప యన్‌జిఓస్ హోమ్ నందు అసోసియేషన్ ఆధ్వర్యంలో అమనగంటి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నిత్యపూజయ్య, సహ అధ్యక్షులు టీ తిమ్మా రెడ్డి, నాయకులు బాలపుల్లయ్య, వెంగలరావు,యన్ రాజశేఖర్,సిటీ నాయకులు నాగార్జున, మోహనరెడ్డి, హిరామియా,విమెన్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షలు నిర్మల జోతి, కన్వీనర్ భారతి, కృష్ణ కుమారి,జానకి అరుణ, హర్ష వర్ధన్ రాజు, ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

వనిపెంట రహదారి విస్తరణ జరగాలి

మైదుకూరు, మార్చి 10, ప్రభాతవార్త:

మైదుకూరు నుండి పోరుమామిళ్ల వెళ్ళు జాతీయ రహదారిని వనిపెంట గ్రామంలో రహదారి విస్తరణ అభివృద్ధి చేసి తీసుకెళ్లాలని జిల్లా రహదారుల శాఖ అధికారులను కోరిన రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రమణ, కడప జిల్లా రోడ్లు భవనాలు ,రహదారుల శాఖ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లేకపోవడంతో కార్యాలయంలో ఉన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకట శివుడు అధికారికి వనిపెంట గ్రామ ప్రజలు, రైతుల సంతకాల సేకరణతో రహదారిని గ్రామంలో నుంచే అభివృద్ధి చేసి విస్తరణ జరపాలని రాత పూర్వక వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మైదుకూరు నుండి పోరుమామిళ్ల వరకు ప్రతి గ్రామంలో పాత రహదారిని అభివృద్ధి చేస్తున్న అధికారులు ఒక్క వనిపెంట గ్రామంలోనే కాకుండా గ్రామ బయట బైపాస్ రోడ్డు గా తీసుకెళ్లడం సరైనది కాదని అభివృద్ధికి సరిపడా ప్రభుత్వ స్థలం కూడా ఉందని కావున వనిపెంట గ్రామంలోనే రహదారిని అభివృద్ధి చేసి తీసుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు రామాంజనేయ రెడ్డి,శ్రీనివాసులు,మాబు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా లక్ష్మయ్య

గాలివీడు, మార్చి 10(ప్రభాతవార్త):

మండల విద్యుత్ శాఖ ఏఈగా లక్ష్మయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు విధులు నిర్వహించిన సురేంద్రరెడ్డి బదిలీపై వెళ్లిన తరువాత గాలివీడు మండల ఏఈ స్థానం ఖాళీగా ఉండటంతో రైతులు, వినియోగదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి తరునంలో నూతన ఏఈని నియమించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భగా పలువురు సిబ్బంది ఆయనను దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తానని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సామరస్యంగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

నందలూరులో రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ

రాజ్యసభలో ఎంపీ మేడా రఘునాథరెడ్డి

రాజంపేట అర్బన్, మార్చి10 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపీ మేడారఘు నాథ్ రెడ్డి

అన్నమయ్య జిల్లా నందలూరులో రైల్వే ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని వైసిపి ఎంపి మేడా రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రాజ్యసభలో రైల్వేబడ్జెట్‌పై యం.పి మాట్లాడుతూ నందలూరులో రైల్వే శాఖకు సంబంధించి లోకోషెడ్‌తో ముఖ్యమైన ఇంటర్‌ఛేంజ్ జంక్షన్‌గా పనిచేసిన 300400 ఎకరాల ఖాళీ భూమి ఉందన్నారు. ఈ భూమిని సముచితమైన రీతిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని స్థాపించడానికి లేదా అలా చేయడానికి ఇది సాధ్యమవుతుందన్నారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయన్నారు. అంతేకాకుండా నందలూరు పక్కనే చెయ్యేరునది ఉందని నీటి సమస్య కూడా లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నందలూరులో ఇంటిగ్రల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని మంత్రిని మేడ రఘునాథరెడ్డి కోరారు.

మిట్స్‌లో జాతీయ ఐపీ యాత్ర

కురబలకోట, మార్చి 10 ప్రభాతవార్త

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీసైన్స్ (మిట్స్) కలశాల నందు మేధో సంపత్తి (IP) ఆవిష్కరణ భవిష్యత్తును ఎలా రూపొందిస్తుందో అన్వేషించడానికి అంకితమైన రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కలశాల ప్రాంగనములో కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి చేతుల మీదుగా ఈవెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల అనగా మార్చి 21 మరియు 22, 2025 తేదీలలో కళాశాల ప్రాంగణంలో ఈ వర్క్షాప్ జరుగుతుందన్నారు. దీనికి రిజిస్ట్రేషన్ రుసుము లేదన్నారు. ఇతర వివరాలకు 9848360295, 8712655 55132, 8712655138, 8712655134 సంప్రదించగలరు అని అన్నారు. కార్యక్రమంలో యెన్. ద్వారకనాథ్, ప్రెసిడెంట్, ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషన్ అకాడమీ, అడ్వైసర్ ఆర్‌డి డాక్టర్ తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ఆర్‌డి డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

ఉద్యోగుల కోసం అమనగంటి శ్రీరాములు ఎనలేని కృషి

రాజంపేట అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త

ఏపియన్‌జిఓ సంఘం వ్యవస్థాపకుడు, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వవ్యస్థపాకులు, మాజీ శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులుగా పనిచేసి ఉద్యోగుల హక్కులకోసం జీవిత కాలం పోరాడిన నేత అమనగంటి శ్రీరాములు అని ఎన్జీవో సంఘం నేతలు పేర్కొన్నారు. అమనగంటి శ్రీరాములు 104 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం యన్‌జిఓస్ హోమ్‌లో రాజంపేట అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఈ కార్యక్రమంలో రాజంపేట రాజంపేట తాలూకా అధ్యక్షుడు సెట్టెం వెంకటరమణ, కార్యదర్శి వి.చంద్రశేఖర్ రెడ్డి, ట్రెజరర్ ఎం.వరదయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, టి.వెంకటసుబ్బ య్యఎం. రమేష్ బసవరాజు, తదితరులు ఈ సందర్భంగా పెన్షనర్ల అసోసియేషన్ నేతలు కె.వి కిష్టయ్య ,గౌస్ ఖాన్ , పీవీ రమణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

గోల్డెన్ వ్యాలి విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, మార్చి 10 ప్రభాతవార్త

ఇటీవల జేఎన్టీయూ అనంతపురం వారు విడుదల చేసిన ఎం.బీ.ఏ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో గోల్డెన్ వ్యాలి ఎంబీఏ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలలో గల నాలుగు ఎంబీఏ కోర్సులలో ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.జనరల్ ఎం.బీ.ఏ లో 80 శాతం, బిగ్ డేటా ఎనాలిటిక్స్ లో 75 శాతం, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లో 75 శాతం మరియు హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మానేజ్మెంట్ లో 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జనరల్ ఎం. బి. ఏ విభాగాంలూ బి. సాయి భాగ్యశ్రీ 85 శాతం మార్కులతో మొదటి స్థానం, ఏ. మైత్రి 84 శాతం మార్కులకు రెండో స్థానంలో సాదించారు.ఎం. బి. ఎ ఇన్ బిగ్ డేటా ఎనాలిటిక్స్ లో ఏ. ఆరిఫుల్లా 82 మార్కులతో మొదటి స్థానం కే. రాహుల్ శరణ్ 81 మార్కులతో రెండవ స్థానం సాధించారు.బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లో 86 శాతం మార్కులతో జీ స్వాతి మొదటి స్థానం, 78 శాతం మార్కులతో కె. నిరూప రెండో స్థానం సాధించారు.హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్లో పి. అల్ఫియా సుల్తానా 79 మార్కులతో మొదటి స్థానం మరియు బి చంద్రమోహన్ 78 మార్కులతో రెండవ స్థానం సాధించారు.ఈ సందర్భంగా గోల్డెన్ వ్యాలీ కళాశాలల అధినేత శ్రీ ఎన్. వి.రమణారెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ సెమిస్టర్ లోని సబ్జెక్టులు నిర్దేశించిన వ్యవధిలో పూర్తి చేసుకుంటూ తమ యొక్క కెరియర్ కోసం ఉపయోగపడే ఆన్లైన్ కోర్సులు లాంటివి చేస్తూ తమని తాము మెరుగుపరుచుకోవాలని పేర్కొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సబ్జెక్టుల్లో పాస్ అవ్వడమే కాకుండా మంచి మార్కులతో పాస్ అవ్వడం ముఖ్యమన్నారు. పాసైన విద్యార్థులను అభినందించారు. పాసైన విద్యార్థులను హెచ్. ఓ. డి జి. మంజుల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు.

6 గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు మార్చి 10 ప్రభాతవార్త:

జిల్లాలో 6 ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నిర్వహించబడుతున్న పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వం 202526 విద్యా సంవత్సరానికి 7వ తరగతిలో ప్రవేశాలకు, 6, 7, 8వ తరగతుల్లో బాక్ లాక్ సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. పీలేరు, గ్యారంపల్లె, వాల్మీకిపురం, కలకడ, గుర్రంకొండ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో 80 సీట్లు చొప్పున 480 సీట్లు, 6, 7, 8వ తరగతిలో బ్యాక్లాక్ సీట్లు 339 ఉండగా, గ్యారంపల్లె, వాల్మీకిపురంలో జూనియర్ ఇంటరు 245 సీట్లు భర్తీ చేయనున్నారు. అన్ని తరగతుల్లో రాత పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుంది.

వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం

గాలివీడు, మార్చి 10(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని స్థానిక బ్రాహ్మణవీధిలో కొలువైవున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను వితరణ గావించారు. సాయంకాలం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను వివిధ రకాల పుష్పాలు, అరటిబోదెలతో అలంకరించిన ట్రాక్టర్‌పై పెద్దూరు నుండి బస్టాండు, హైస్కూల్, గేటు నాలుగు రోడ్ల కూడలి వరకు గ్రామోత్సవం నిర్వహించారు.

తాసిల్దార్‌కు అంగన్వాడీల వినతిపత్రం

తాసిల్దార్ వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పుల్లంపేట: మార్చి 10 (ప్రభాతవార్త)

పుల్లంపేట మండలం అంగన్వాడి సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం పుల్లంపేట తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అంగన్వాడీల వేతనాలు పెంచాలని గ్రావిటీ అమలు చేయాలని సెంటర్లుగా మారుస్తూ జీవో ఇవ్వాలని ఇలా పది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆ సంఘం నాయకురాలు జయలక్ష్మి మరి కొంతమంది కలిసి ఈ వెనక పత్రాన్ని తాసిల్దార్ అందజేయడం జరిగింది.

పోలీసుస్టేషన్‌లో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలు

ముద్దనూరు, మార్చి 10, ప్రభాతవార్త:

మండలంలోని పదవ తరగతి పరిక్షాకేంద్రాలైన బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల కు సంబంధించిన పదవ తరగతి ప్రశ్న పత్రాలు సోమవారం నాడు రూట్ ఆఫీసర్ ఓబులేసు,అడిషనల్ రూట్ ఆఫీసర్ ఇజ్రాయెల్ మరియుఎస్ ఐ మొయినుద్దీన్ సమక్షంలో పోలీసు స్టేషన్ నందు ఇనుపపెట్టెలకు సీల్ వేసి గట్టి బందోబస్తు నడుమ భద్రపరిచట్లు రూట్ ఆఫీసర్ ఓబులేసు తెలిపారు.

సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరం

మదనపల్లి క్రైమ్, మార్చి 10 ప్రభాతవార్త.

సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ భీమలింగ తెలిపారు. మదనపల్లె మండలం తుమ్మలతండాలో సోమవారం నవోదయం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సార

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

రాయచోటి, మార్చి 10 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్‌డిసి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే మహిళల హక్కులను సాధించుకుంటాం

ప్రొద్దుటూరు మార్చి 10 ప్రభాతవార్త

ప్రపంచంలోనే అత్యంత గొప్ప విలువ ఏదైనా ఉందంటే అది సమానత్వ భావనే అని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం స్థానిక హనుమాన్ నగర్లో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ స్త్రీలకు పురుషులతోపాటు సమాన హక్కులు సాధించడంలో సావిత్రి బాయి పూలే పోరాటాల చరిత్ర చాలా ఘననీయ మైనదన్నారు. చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం నుండి చైతన్యం పొందడంతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే మహిళలకు సమాన హక్కులు సాధించబడతాయన్నారు. స్త్రీలపై హక్కుల అణిచివేత ఏ ఏ రూపాల్లో ఉంటదో ఉదాహరణలతో ఆమె వివరించారు. ప్రముఖ వైద్యులు వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని రంగాల్లో స్త్రీలు వ్యవస్థను శాసిస్తున్నారన్నారు. అయితే ఇంకా మహిళలకు సమానత్వం అనేది పూర్తిస్థాయిలో దక్కడం లేదన్నారు. విద్య ద్వారానే మహిళలు ఉన్నత స్థితిలోకి ఎదగగలరన్నారు .మహిళలకు పురుషుల కంటే భిన్నంగా మానసిక ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉంటాయని ఇవి అదనంగా ఎదుర్కోవాల్సి ఉందన్నారు .ప్రముఖ న్యాయవాది మెహతాబ్ మాట్లాడుతూ చట్టాలు స్త్రీలకు కోసం ఎన్ని ఉన్నా వ్యవస్థ లో సరిగా అమలు చేయించుకోవడానికి చైతన్య మహిళా సంఘం లాంటి వారితో కలిసిసంఘటితంగా మహిళలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు ప్రశ్నించినప్పుడే తమ హక్కులు చట్టబద్ధంగా సాధించబడతాయన్నారు. కార్యక్రమంలో మెప్మా సీవోలు విమల ,రసూలమ్మ ,శ్రీదేవి లతోపాటు ఆర్పీల సంఘం పట్టణ అధ్యక్షురాలు తనికంటి లక్ష్మీదేవి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

బద్వేల్ అర్బన్ మార్చి 10, ప్రభాతవార్త

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహాధరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకోరాదని వారు కోరారు. ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తమ అరెస్టులు, నిర్బంధాల ద్వారా తీసుకున్న చర్యలను నిరసిస్తూ రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషిని లు సంయుక్తంగా మాట్లాడుతూ. అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు నిర్బంధాల ద్వారా అణచివేయాలనుకోవడం దుర్మార్గకరమైన చర్య అని, శాంతియుతంగా విజయవాడకు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలలో అరెస్టులు చేయడం అనైతిక చర్యఅని అన్నారు. అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, గత ప్రభుత్వ హయాంలో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక సమ్మె నిర్వహించిన సందర్భంగా అంగీకరించిన హామీలు నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన హామీలు అమలు చేయలేదనీ వాపోయారు. సెంటర్ల నిర్వహణకు సొంత పెట్టుబడులు పెట్టి సెంటర్ లు నిర్వహిస్తున్నారని, రకరకాల యాపులతో అంగన్వాడీలపై పనిభారం పెరిగిందని, అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరం నుండి వేతనాలు పెంచలేదని, 2022లో సుప్రీం కోర్టు అంగన్వాడి వర్కర్లకు గ్రాడ్యుటి అమలు చేయాలని చేసిన తీర్పు అమలకు నోచుకోలేదని, గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పు కూడా పాలకులు తుంగలో తొక్కారని, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ వెంటనే జీవో జారీ చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, అంగన్వాడీ లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సెంటర్లకు ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలని, ప్రీ స్కూల్ విలీనాన్ని ఆపాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో దీర్ఘకాలిక పోరాటానికి సన్నద్ధం కావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులేసు, పట్టణ నాయకులు మస్తాన్ షరీఫ్, రూరల్ నాయకులు ముడమాల ఓబుల్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు కళావతి, జయప్రద, రత్నమ్మ,కె.వి. సుభాషిని, విజయమ్మ, వాణి, సరోజ, వసంతమ్మ, లక్ష్మీ నరసమ్మ, శారదా, సుబ్బమ్మ, అనురాధ, సులోచన, లక్షుమ్మ, భారతి, సుధ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

హలీమ్ కేంద్రం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

బద్వేలు అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త :

పవిత్రమైన రంజాన్‌మాసంలో ముస్లిం భక్తులకు ఇష్టమైన హలీమ్ బద్వేలు ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అర్బన్ ఎస్ఐ రవికుమార్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ముస్లిం సోదరులకు హలీంను అందుబాటులోకి తెచ్చేందుకు మహమ్మద్ అజ్జమ్ కృషిచేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ అన్నారు. ఈ మాసమంతా హలీమ్ ముస్లిం సోదరులకు రుచికరమైన విధంగా అందివ్వడం జరుగుతుందని యజమాని అజ్జమ్ పేర్కొన్నారు. అనంతరం టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, సీనియర్ న్యాయవాది పీవీఎన్.ప్రసాద్, మాజీ స్టేట్ డైరెక్టర్ షేక్ మహబూబ్‌బాష, నూరుల్లాలు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో హలీమ్‌ను ముస్లిం సోదరులకు అందుబాటులో ఉండేలా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన షాపు యజమాని మహమ్మద్ అజ్జమ్ సాదరంగా ఆహ్వానం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, షరీఫ్, పీఎంజి జిలానీ,గొంటు విష్ణు కాంత్, మనోజ్, ముద్దు క్రిష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

హిందువులపై దాడులను నిరసిస్తూ విహెచ్‌పి ర్యాలీ

మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :

హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం విశ్వహిందూపరిషత్ (విహెచ్‌పి) పట్టణంలోని చిత్తూరు బస్టాండు నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీని చేపట్టారు. సబ్‌కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తూ హిందువులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా విహెచ్‌పి నాయకులు మాట్లాడుతూ ఇటీవల రాయచోటిలో హిందువులపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. హిందువులపై, విశ్వ హిందూపరిషత్ నాయకులపై కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందువులకు న్యాయం చేయాలంటూ కోరారు. అనంతరం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు హిందువులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వినతిపత్రం అందజేశారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జాతీయ స్థాయిలో అవార్డులను అందుకున్న శ్రీ నలంద విద్యార్థినిలు

సిద్దవటం, మార్చి 10, ప్రభాతవార్త:

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఐటీ, జేఈఈ నీట్ ఫలితాల్లో శ్రీనలంద విద్యార్థినీలు అవార్డులను అందుకున్నట్లు పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.లక్ష్మణస్వామి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీ నలంద పాఠశాల నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి అవవార్డులను కైవసం చేసుకున్నారన్నారు. ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోటీ పరీక్షలలో 5వ తరగతి నుంచి ప్రవీణ రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు, 8వ తరగతి నుంచి తేజశ్రీ జోనల్ స్థాయి అవార్డులను కైవసం చేసుకున్నారన్నారు. హైదరాబాదు రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వీరు బహుమతులు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సినీ గాయకులు, మోటివేషనల్ స్పీకర్ ప్రభాకర్ రావు, యూనిక్ చిల్డ్రన్స్ అకాడమీ ఫౌండర్ ఖలీంఖాన్ చేతుల మీదుగా విద్యార్థినీలు బహుమతులు అందుకున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ చిన్నారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం అలాగే ఇటువంటి పెద్ద కళా వేదికపై నుంచి బహుమతులు అందుకోవడం తమకు చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులకు నేటి సమాజానికి అనుగుణంగా విద్యను బోధించడంలో శ్రీనలంద యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఐఐటీ శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అవార్డులు పొందిన విద్యార్థినీను పాఠశా ఉపాధ్యాయులు లక్ష్మినారాయణమ్మ, శివ, ప్రమీ, వైశాలి, కరుణశ్రీ, బాబు తదితరులు అభినందించారు.

ఎమ్మెల్సీని కలిసిన రచయిత

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త :

కర్నూలు టిడిపి సీనియర్ నాయకుడు బిటి నాయుడు టిడిపి తరపున రెండవసారి ఎమ్మెల్సీగా పదవిని పొందిన సందర్భంగా సోమవారం అసెంబ్లీలో ఆయన్ని ప్రొద్దుటూరు వాసి ప్రముఖ రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్, ఏపీ అసెంబ్లీలో కలిసి అభినందనలు తెలిపారు. చిరకాల మిత్రుడు, మానవతావాది ,సున్నిత మనస్కుడు అయిన బీటీ నాయుడుకి ఎమ్మెల్సీ పదవి దక్కడం ఆయన చిరకాల మిత్రునిగా తనకు ఎంతో ఆనందం కలిగిందని డాక్టర్ ప్రభాకర్ తెలిపారు.

బాల్య వివాహాలు చేస్తే అందరికీ జైలే

ఈటిమార్పరంలో 6 మంది అరెస్ట్

రాజంపేట అర్బన్, మార్చి10 ప్రభాతవార్త

బాల్య వివాహాలు చేస్తే అందరికీ జైలు తప్పదని రాజంపేట ఏఎస్పి రామ్నాథ్ మనోజ్ హెచ్చరించారు. పెనగలూరు మండలం ఈటిమార్పురంలో జరిగిన ఓ బాల్య వివాహానికి సంబంధించి ఆరు మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈటిమార్పురంలో బాల్య వివాహం జరిగిందని జాతీయ బాల్య వివాహాల నిరోధక అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి అన్నారు. ఈ మేరకు విచారణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు పోలీసులు, స్థానిక ఎసిడిస్ అధికారులు విచారించారన్నారు. విచారణ అనంతరం స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ విశాలాక్షి ఫిర్యాదు మేరకు పెనగలూరు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. బాల్య వివాహం చేసుకున్న బాలరాజు సురేంద్ర రాజు పై కేసు నమోదు చేశామన్నారు. బాల్య వివాహం జరిగిన అమ్మాయి ప్రస్తుతం ఆరు నెలల గర్భవతిగా ఉన్నట్టు తెలిపారు.ఈ కేసులో 6 మంది నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పురోహితుడు నుంచి బంధువులు, పెద్దలు ,వివాహ పత్రికలు ముద్రించిన వారికి కూడా జైలు తప్పదని స్పష్టం చేశారు. అంతేకాకుండా బాల్య వివాహం నిరోధక చట్టం ప్రకారం వివాహం చేసుకునే వ్యక్తిపై పోస్కోచట్టం ప్రకారం కేసు కూడా నమోదు చేస్తామన్నారు.

జగన్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

కమీషనర్‌కు మహిళలు వినతి

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 10 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారి నగర్ జగన్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ ప్రాంత మహిళలు సోమవారం మున్సిపల్ కమీషనర్ ప్రమీళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ కాలనీలో సుమారు 25 కుటుంబాలు వరకు నివాసాలు ఉన్నారన్నారు. అయితే కాలనీలో మురుగుకాలువలు, రోడ్లు, ప్రధానంగా నీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ కాలనీలో బోర్ డ్రిల్ చేసినా ఇంతవరకు నీటిసరఫరా చేయలేదన్నారు. కాలనీలో రోడ్లు సక్రమంగా లేక వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. శివారు ప్రాంతంలో ఉన్న ఈ కాలనీలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రోడ్లు కూడా ఎగుడుదిగుడుగా ఉండడం వల్ల వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనపగుట్ట నుంచి శ్రీవారినగర్ వరకు ప్రధాన రోడ్డు కూడా మట్టిరోడ్డుగా ఉండడం వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు జగన్‌కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025లో ప్రతిభ చాటిన పీలేరు విద్యార్థి

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో నిర్వాహకులు

పీలేరు, మార్చి 10 ప్రభాతవార్త:

2025 జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పీలేరు యోధ కరాటే ఇన్స్టిట్యూట్ విద్యార్థి ప్రతిభ చూపాడని నిర్వాహకులు సోమవారం మీడియాకు తెలిపారు. తిరుపతి జిల్లా, రేణిగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఎన్ఎస్ఏఐ ఈ పోటీలను నిర్వహించిందని అన్నారు. అండర్ 14 విభాగంలో జరిగిన ఈ కరాటే పోటీల్లో పీలేరు యోధా మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతారు జి. రామ్మోహన్ కుమార్తె జి. గీతశ్రీ కటా అండ్ కుమ్మితే ఫైట్ లో పాల్గొని కుమ్మితే లో మొదటి స్థానాన్ని, కటాలో మూడవ స్థానాన్ని సాధించింది. ఈ పోటీలలో 300 మంది విద్యార్థుల పాల్గొన్నారు. కటా అండ్ ఫైట్ ఈవెంట్స్ చాలా కఠినంగా జరిగాయని కరాటే మాస్టర్ జి. ఇనాముల్ హక్ తెలిపారు.

అక్రమ అరెస్టులకు నిరసనగా తహశిల్దార్‌కు వినతి

చాపాడు. మార్చి 10. ప్రభాతవార్త.

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ వెళుతున్న అంగన్వాడీల అక్రమ అరెస్టులు నిర్బంధాలకు నిరసనగా సోమవారం తహసీల్దార్ రమా కుమారికి అంగన్వాడీలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ తో చేపడుతున్న కార్యక్రమాన్ని అడ్డుకోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఛాయా శ్రీదేవి, సరస్వతి, ఝాన్సీ, అనసూయ, వివిధ గ్రామాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపుకే ఇంకుడు గుంతలు

తంబళ్లపల్లె మార్చి 10 ప్రభాతవార్త :

ఉపాధి పనులపై సమీక్ష జరుపుతున్న ఎంపీడీవో.

మండలంలో భూగర్భ జలాల పెంపు కోసం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంకుడు గుంతల తవ్వకాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఉపాధి సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన ఉపాధి సిబ్బందితో జరిపిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలలో ఇప్పటికే 45 ఇంకుడు గుంతల నిర్మాణానికి సిబ్బంది ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై అభినందించి ప్రోత్సహించారు. ఉపాధి హామీలో పని దినాలు పెంపుతో ప్రతి కూలికి పని కల్పించి తద్వారా వారికి జీవన భృతి భవిష్యత్తులో ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టడానికి ఈ పనులు దోహదపడతాయన్నారు. గోశాల నిర్మాణాల వేగవంతం చేయడం హర్షణీయమని పూర్తికాని గోశాల నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, నాగార్జున, శేఖరమ్మ, వెంకటరమణ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ నవనారసింహ సహిత లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం

తొండూరు మార్చి 10 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని తొండూరు గ్రామం నందు పాటి మీద వెలసిన శ్రీ నవ నరసింహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పంచమ వార్షికోత్సవం నిర్వహించుటకు గ్రామ ప్రజలు నిర్ణయించారు. ఈ వార్షికోత్సవము నందు న్యూ క్యాటగిరి ఎద్దు లచే బండలాగుడు పోటీలు నిర్వహిసున్నారు. అలాగే ఉదయము స్వామివారికి అభిషేకం చేసి కళ్యాణం నిర్వహిస్తున్నారు. లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యందు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి కాయ కర్పూరము సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించి జయప్రదం చేయవలసిందిగా దేవస్థానం తరుపున గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులకు మరియు ప్రజలందరికీ దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున ప్రజలందరూ గమనించి మంగళవారం దేవస్థానం నందు పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ముద్దనూరు,మార్చి 10, ప్రభాతవార్త:

పట్టణంలోని రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ బూచిపల్లె పుల్లారెడ్డి మరియు ఎస్సై మైనుద్దీన్ విద్యార్థులతో కలిసి సోమవారం నాడు పట్టణ పురవీధుల్లో తిరుగుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ పుల్లారెడ్డి యముడు వేషధారణలో పురవీధుల తిరుగుతూ బైక్ ఆటో కారులో ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరూ మోటార్ వెహికల్ చట్టాలను గౌరవించాలని హెల్మెట్ చేతబట్టి ప్రజలకు అవగాహన కలిగించారు. ఎస్సై మైనుద్దీన్ మాట్లాడుతూ మీరు చేసే చిన్న పొరపాట్ల వల్ల తమ మీద ఆధార పడ్డ కుటుంబాల జీవితాలు నాశనం అవుతాయని దాని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ హెల్మెట్ సీట్ బెల్ట్ వాడాలని తెలిపారు మరియు మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కుడుముల శశిధర్ రెడ్డి భాస్కర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై గట్టు వెంకటేశ్వరస్వామి

రామసముద్రం మార్చి10 ప్రభాతవార్త

మండలంలోని చెంబకూరు మేజర్ పంచాయితీలోని గట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి స్వామి వారి ఊరేగింపు మేళతాలతో, చక్కభజనలు, కోలాటలతో, బాణసంచా వేడుకలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను బలిజ కుటుంబం, బలిజ సంఘం వారి ద్వారా నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కార్యనిర్వహకులు, గ్రామ పెద్దలు, భక్తాదులు పాల్గొనడం జరిగింది.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి

మదనపల్లి క్రైమ్ మార్చి 10 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని విజయభారతి పాఠశాలలో కరస్పాండెంట్ ఎన్ సేతు, వైస్ ప్రిన్సిపల్ నిశ్చిత సేతు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ విజయభారతి పాఠశాలలో విధ్యాభ్యాసం చేసిన విధ్యార్థులు ప్రపంచ నలుమూలల్లో ఎక్కడికి వెళ్లినా తమ ప్రతిభను చాటుతూ ఉన్నారని కొనియాడారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే 10వ తరగతి పరీక్షలను విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఇరిగేషన్ ఎస్.సీ విఠల్ ప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ ప్రతాప్, బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటి రెడ్డి, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సారైటీ లో రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 10, ప్రభాతవార్త:

మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి (హెచ్.ఓ.డి హెచ్ ఎస్) ఆధ్వర్యంలో పట్టణంలో ఓబుళరెడ్డిచే నిర్వహించబడుతున్న సురక్ష బ్లడ్ బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్